క్లుప్తంగా

సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యం



పిడుగురాళ్ల: సామాజిక న్యాయం ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం ప్రకటించిన ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను ఎక్కువ శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించడంపై పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే గురజాల ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికే కేటాయించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలను తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు కొక్కెర శ్రీను, పసుపులేటి ఆనంద్, కో–ఆప్షన్ సభ్యులు శెట్టుపల్లి పూర్ణ, పిల్లి ప్రేమానందం, పట్టణ బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నమదాసు విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలి

దాచేపల్లి: పలనాటి బ్రహ్మనాయుడి సర్వ సైన్యాధ్యక్షుడు కన్నమదాసు విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని పలువురు ఎస్సీ నాయకులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లాలో ఎమ్మెల్యే కాసుని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. అద్దంకి – నార్కెట్‌పల్లి హైవే రోడ్డు విస్తరణలో భాగంగా కేసానుపల్లి రోడ్డులో ఉన్న కన్నమదాసు విగ్రహాన్ని తొలగించి బంగ్లాలో భద్రపరిచారని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కన్నమదాసు విగ్రహాన్ని పునఃప్రతిష్టించి తగిన గౌరవం ఇవ్వాలని నాయకులు కోరారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసిన వెంటనే యథాస్థానంలో కన్నమదాసు విగ్రహాన్ని పునఃప్రతిష్టించేలా చర్యలు తీసుకుంటానని, కన్నమదాసు విలువలను కాపాడుతానని ఎమ్మెల్యే కాసు చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్సీ నాయకులు మేడి సుగుణ రావు, మేడి జాన్‌పాల్, కలుకూరి వెంకటేశ్వర్లు, బండ్ల నరసింహారావు, షేక్ వలి, మేడి మరియదాసు తదితరులున్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత

మాచర్ల రూరల్: బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సేవలు అమూల్యమైనవని హెచ్ఎం ఐవీ నాగ మణి అన్నారు. శనివారం మండలంలోని కొప్పునూరు గ్రామ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ప్యాడ్‌లు అందజేసి ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ఉచితంగా అందిస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థ డైరెక్టర్ తాడి భాస్కర్ బాబు కృషి ఎనిలేనిదన్నారు. ఉపాధ్యాయులు పాల్‌రాజ్, అప్పారావు, శ్రీనివాసరావు, మధుబాబు, పెద యూసఫ్, రామ్మోహన్, ప్రసాద్, నారాయణ తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



మాచర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన మెచ్చి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో మంచి స్థానం కల్పిస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. ఎన్నికలలో ఓట్లు, సీట్లు కోసం బూటకపు వాగ్దానాలతో మళ్లీ అధికారంలోకి రావాలని చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని, ఆయన మాటలు ఎవరూ నమ్మరని, గత పాలనలో ఆయన ఇచ్చిన మ్యానిఫెస్టోను అమలు చేయకపోగా, దాన్ని కనబడకుండా చేశారన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జానపాటి కోటయ్య, యంగ్ర ఆంజనేయులు, మీరావత్ పెద ముని, మూడావత్ చల్లా నాయక్, దశబంద కొండలు, శ్యామల చినపరెడ్డి, దగ్గుల రామకృష్ణారెడ్డి తదితర 15 కుటుంబాల వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకుడు బూడిద శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, బూడిద సైదులు, శివారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం

- ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ



పిడుగురాళ్ల మార్కెట్ యార్డులో మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: మహిళలు ఆర్థికంగా ఎదిగితే సమాజంలో మరింత గౌరవం పెరుగుతుందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో వైఎస్సార్ చేయూత నాలుగో విడత లబ్ధి పొందిన వారికి చెక్కును అందించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అందిస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలు మహారాణుల్లా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ఇళ్ల వద్దకే వస్తున్నాయన్నారు. అర్హులకు ఇంటి వద్దకే సంక్షేమం అందుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను గ్రామాల్లోనే అందుబాటులోకి తెచ్చి, గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల చెంతకే తెచ్చారన్నారు. మన పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలు కూడా వచ్చే ఏడాది నుంచి ఈ విధానం అమలు చేయబోతున్నాయన్నారు. ఇప్పుడు ఇంటి వద్దకే అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ఫ్యాను గుర్తుకే ఓటువేసి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే దాన్ని మహానేత తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు బీజేపీ అగ్రనేత అమిత్ షా మాత్రం వారి ప్రభుత్వం వస్తే ముస్లింల రిజర్వేషన్ పూర్తిగా తొలగిస్తామని అంటున్నారని తెలిపారు. అటువంటి బీజేపీతో నేడు టీడీపీ, జనసేనాలు కలిసి కూటమిగా ఏర్పాడ్డాయని, అంటే వీరికి ఓటువేస్తే ముస్లిం రిజర్వేషన్ రద్దుకు మద్దతు ఇచ్చినట్లేనని ఎమ్మెల్యే కాసు అన్నారు. రిజర్వేషన్ వల్ల ఎంతో మంది ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లుగా అయ్యారని, ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని గుర్తుచేశారు. అన్ని వర్గాల అభివృద్ధిని జగన్ ప్రభుత్వం చేస్తుంటే, కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేలా చంద్రబాబు, జనసేన, బీజేపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఏడాదికి రూ. 18,750 నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో వేస్తున్నామని తెలిపారు. వరుసగా నాలుగో విడత మహిళలకు అందించడం జరిగిందన్నారు. దాచేపల్లిలో 3283 మందికి వైఎస్సార్ చేయూత ద్వారా రూ. 6.16 కోట్లు, గురజాలలో 2853 మంది మహిళలకు గాను రూ. 5.35 కోట్లు, మాచవరం 2952 మందికి గాను రూ. 5.54 కోట్లు, పిడుగురాళ్లలో 3115 మందికి గాను రూ. 5.84 కోట్లు, పిడుగురాళ్ల పట్టణంలో 2787 మంది మహిళలకుగాను రూ. 5.23 కోట్లు అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 14,990 మందికిగాను రూ. 28.11 కోట్లు వైఎస్సార్ చేయూత నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా మహిళల బ్యాంక్ ఖాతాలో వరుసగా నాలుగోసారి జమ చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, నాయకుల ముడేల వెంకటేశ్వరరెడ్డి, బత్తుల నాగిరెడ్డి, బంగారురెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, మెప్మా సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ

దాచేపల్లి: వైఎస్సార్ చేయూత 4వ విడత వారోత్సవాలు శనివారం దాచేపల్లిలో నిర్వహించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం 1,547 మంది మహిళలకు రూ.2,90,06,250 చెక్కును చైర్‌పర్సన్ సుబ్బమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, కమిషనర్ టీవీఎస్ నారాయణరావు, నాయకులు షేక్ ఖాదర్‌బాషా, ముక్కం వెంకటేశ్వర్లు, కొత్వాల్ సైదా, ఏపీఎం టీఎంసీ జానీ, సీఓ విజయలక్ష్మి, ఆర్పీలు పాల్గొన్నారు.

వరుసగా అయిదో సారి..!

- మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా అయిదో సారి పోటీ చేయబోతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- రికార్డు నెలకొల్పిన పీఆర్కే
- ఇప్పటికే ఒకసారి కాంగ్రెస్, మూడుసార్లు వైఎస్సార్ సీపీ తరఫున పోటీ
- పోటీ చేసిన ప్రతిసారీ అఖండ మెజార్టీతో విజయమే..



పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: మాచర్ల నియోజకవర్గంలో అయిదో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోటీ చేయబోతున్నారు. వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి శనివారం ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో రామకృష్ణారెడ్డి పేరు ఖరారైంది. ఇప్పటికే 2009లో మొదటిసారి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పీఆర్కే ఆ ఎన్నికల్లో గెలుపొందారు. ఆ తరువాత వైఎస్సార్ సీపీ తరఫున 2012 నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు పోటీ చేసి గెలుపొందారు. తిరిగి 2009లో తన చేతిలో ఓడిపోయిన టీడీపీ అభ్యర్థి బ్రహ్మారెడ్డిపై పోటీ చేయనున్నారు. పిన్నెల్లి కుటుంబానికి ఇప్పటికే మొత్తం ఏడుసార్లు టికెట్ లభించింది. ఇంత వరకు నియోజకవర్గ చరిత్రలో ఐదుసార్లు పోటీ చేసిన చరిత్ర ఏ పార్టీ అభ్యర్థికి లేదు. మాచర్ల నియోజక వర్గంలో ఒక్కసారి తప్ప రెండవసారి గెలుపొందిన ఎమ్మెల్యే ఎవరూ లేరు. మొత్తంగా ఐదవ సారి నియోజకవర్గంలో పోటీ చేస్తూ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా రికార్డు సృష్టించారు. అంతకుముందు పిన్నెల్లి లక్ష్మారెడ్డి మూడు సార్లు పోటీచేసి రెండు సార్లు ఓడిపోగా, ఒకసారి విజయం సాధించారు. కానీ అందుకు భిన్నంగా ఇప్పటివరకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అంచలంచెలుగా ఎదిగి ఐదవ సారి పోటీ చేసేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో టిక్కెట్ దక్కించుకొని రికార్డు సృష్టించారు.

అమరజీవి త్యాగం అజరామరం



పిడుగురాళ్లలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు



రెంటచింతలలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సంపూర్ణమ్మ, దాసరి చౌడేశ్వరి, యేచూరి

- మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు
- ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

పిడుగురాళ్ల: ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరి వరప్రసాద్‌లు పేర్కొన్నారు. పట్టణంలోని పలు చోట్ల పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు శనివారం పలువురు ఆర్యవైశ్య సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని జానపాడు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలాండ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరి వరప్రసాద్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మాచర్లలో...

మాచర్ల: పొట్టి శ్రీరాములు జయంతిని శనివారం పలువురు ఆర్యవైశ్య నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి అమర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, అఖిల భారత వాసవి సత్ర సముదాయాల సలహా సభ్యులు చిల్లంచర్ల సత్యనారాయణల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కోదండరామాలయం వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘ నాయకులు, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, అవోపా, లయన్స్ క్లబ్ ఆఫ్ పల్నాడు మాచర్ల క్లబ్ ల ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు వేశారు. వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా ప్రోగ్రాం తిరివీధి వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, కజ్జం గురవయ్య, ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు పరిటాల ధనలక్ష్మి, మేడా వెంకట లక్ష్మి, కొత్తమాసు పాండురంగారావు, కొత్తమాసు బ్రహ్మారావు తదితరులున్నారు.

రెంటచింతలలో...

రెంటచింతల: తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని స్థానిక రామాలయం సెంటర్‌లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆమె మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, వైఆర్ఎస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ యేచూరి వెంకట సైదయ్య, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరితో కలిసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి మాట్లాడారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. విద్యావేత్త నారాయణపురం శ్రీనివాసరావు, గుండా రాము, నాశం చినబాబు, గాదె లూర్దుమరెడ్డి, ఆకుల నర్సింహారావు, గుంటక కాశిరెడ్డి, పల్లెర్ల నాగిరెడ్డి, నీలా సత్య నారాయణ, బోయిన రాజు, డి.వెంకటేశ్వర్లు, ఎ.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రతిష్టా మహోత్సవాలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న దంపతులు

గురజాల: నగర పంచాయతీలో వేంచేసియున్న గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారు, శ్రీ కనకదుర్గా అమ్మవారు శిలా జీవధ్వజ శిఖర కలశ పరివార దేవతా స్థిర ప్రతిష్టామహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక కనకదుర్గా అమ్మవారి దేవాలయం వద్ద విగ్రహాలకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమల్లో తోరణ బంధన, వేద పండితుల ఆహ్వానం, కలశతీర్థం, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రక్షా బంధన, దీక్షా ప్రారంభం, పంచగవ్యప్రాసన, అంకురారోపణము, ప్రధాన కలశ స్థాపన, సర్వతో భద్రమండలము, మదనాగ్ని ప్రతిష్టా, జపహోమాదులు, కార్యక్రమాల్లో దంపతులు పాల్గొని అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. 20వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ప్రతిష్టా కార్య వర్గ దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైఎస్సార్ సీపీలో 74 కుటుంబాలు చేరిక

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



భట్రుపాలెం టీడీపీ నేతలను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి: మండలంలోని భట్రుపాలెం, శంకరపురం గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి భట్రుపాలెంకి చెందిన 50 టీడీపీ కుటుంబాలవారికి, శంకరపురంకి చెందిన 24 జనసేన, టీడీపీ కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలు నచ్చి తాము పార్టీలో చేరామని, ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామని తెలిపారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తుపెట్టుకుని అన్ని విధాలుగా ఆదరించి అండగా ఉంటామని ఎమ్మెల్యే కాసు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో భూక్యా సిద్ధు నాయక్, భూక్యా రవి నాయక్, భూక్యా రత్ననాయక్, భూక్యా సక్రు నాయక్, కేశావత్ రంగనాయక్, కేశావత్ సురేష్ నాయక్, కేశావత్ తౌరియా, కేశావత్ నాగునాయక్, భూక్యా బాలునాయక్, రమావత్ నాగనాయక్, చిట్టేటి శ్రీను, ఆదూరి పెద వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీరాములునాయక్, భూక్యా జానునాయక్, మేఘవత్ నరసింహనాయక్, బాణావత్ రమేష్‌నాయక్, లుక్క కొండలు, లుక్క వెంకటేశ్వర్లు, గొనే రాంబాబు, భూక్యా పరుశురామ్‌నాయక్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ భూక్యా కొండనాయక్, ఎంపీటీసీ రెడ్యానాయక్, మాజీ ఎంపీటీసీ వట్టి యలమంద తదితరులు పాల్గొన్నారు.

రూ.వెయ్యి కోట్లతో రహదారుల అభివృద్ధి

- అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి
- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



బ్రిడ్జి ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: పట్టణాభివృద్ధిలో భాగంగా శివారు ప్రాంతాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.కోట్లతో అభివృద్ధి పనులు, రోడ్ల పనులు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణ శివారులోని వినాయకుని గుట్ట, చంద్రవంక బ్రిడ్జి పక్కన ఒకటో లైన్‌లో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అన్నీ ప్రాంతాలకు రవాణా సౌలభ్యం కోసం రూ. 2.20కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధినంతా చూడకుండా ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా, అభివృద్ధిలో రాష్ట్రం ముందుకెళ్లాలన్నా వైఎస్సార్ సీపీకి అందరూ మద్దతు పలకాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రభుత్వ విప్ పీఆర్కేని శాలువాలతో సత్కరించి అభినందించారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్‌లు అబ్దుల్ జలీల్, తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్ షేక్ కరిముల్లా, షేక్ సుభాని, వేల్పుల గురవయ్య, గట్ల అరుణ, రామాంజనేయరెడ్డి, దస్తగిరి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, అల్లి జీవన్, మందా సంతోష్, మైనార్టీ నేతలు షేక్ సులేమాన్, సీలింగ్‌బాషా, నాయకులు పాల్గొన్నారు.

న్యాయసేవలపై అవగాహన అవసరం

న్యాయమూర్తి ఎ. తౌషిద్ హుస్సేన్

పిడుగురాళ్ల: ప్రజలు న్యాయ సేవలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయమూర్తి ఎ.తౌషిద్ హుస్సేన్ అన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవల చట్టాలు, లోక్ అదాలత్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనతరం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 3, అమలు దరఖాస్తు కేసు 1, క్రిమినల్ కేసులు 14, చెక్ బౌన్సు కేసు 1, మనోవర్తి కేసు 1, గృహహింస కేసు 1, ప్రిలిటిగేషన్ కేసులలో బీఎస్ఎన్ఎల్ కేసులు 7, బ్యాంక్ కేసులు 2, మొత్తం 30 కేసులు పరిష్కరించారు. మొత్తం రూ. 27,60,309 కక్షిదారులకు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన న్యాయవాదులకు, పోలీసులకు, కక్షిదారులకు, బ్యాంక్ అధికారులకు, న్యాయమూర్తి ఎ.తౌషిద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

లోక్ అదాలత్‌లో 95 కేసులు పరిష్కారం..

మాచర్ల: రాజీపడదగ్గ ప్రతి కేసును పరిష్కరించి కక్షిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వెంటనే న్యాయం చేసేందుకే జాతీయ లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతుందని మండల న్యాయ కమిటీ అధ్యక్షురాలు, జడ్జి ఎస్.శారదాదేవి అన్నారు. శనివారం మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 95 కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 55 క్రిమినల్ కేసులు, 17 సివిల్ కేసులు, 2 చెక్ బౌన్స్, గృహ హింస 1, భరణం 5, ముందస్తు రాజీ 14 బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించినవి, బ్యాంకు కేసు 1 మొత్తం 95 కేసులు పరిష్కరించామన్నారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో సభ్యులు గట్ల సత్యనారాయణరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, రామనాయక్, పిపి, తదితరులున్నారు.

గురజాలలో 67 కేసులు పరిష్కారం..

గురజాల: స్థానిక కోర్టు భవనాల నందు శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు 67 కేసులు పరిష్కరించినట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 10వ అదనపు జిల్లా జడ్జి జి.వెంకటేశ్వర్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో సివిల్ 11 కేసులు, క్రిమినల్ 47 కేసులు, మెయింటెన్సు 5 కేసులు, ప్రిలిటిగేషన్ 4 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కేసులకు గాను మొత్తం రూ.77,06,853లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బీఎల్‌వీ శేషాద్రి, న్యాయవాదులు షేక్ జానీబాషు, కర్రా చిన కోటేశ్వరరావు, కత్తి చలమరాజు, కలివెల ప్రభుదాసు, డీవీఆర్‌కే మూర్తి, జక్కా చెన్నకేశవులు, తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్లా మట్టారెడ్డి

పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా వేముల దుర్గా ప్రసాద్ నియామకం



పల్నాడు జిల్లా అధ్యక్షుడు పీఆర్కేను సన్మానిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా మట్టారెడ్డి

మాచర్ల,రెంటచింతల: మాచర్ల నియోజక వర్గం, రెంటచింతల, పశర్లపాడు గ్రామానికి చెందిన చల్లా మట్టారెడ్డిని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మాచర్ల పట్టణానికి వేముల దుర్గా ప్రసాద్‌ను పల్నాడు జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. ఈమేరకు మట్టారెడ్డి, దుర్గా ప్రసాద్‌లు శనివారం వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇరువురినీ శాలువాలతో సత్కరించారు.

ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా



దాచేపల్లి: మండలంలోని గామాలపాడు గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో ట్యాంకర్ ద్వారా ప్రజలకు తాగునీరు అందించే కార్యక్రమాన్ని నేతలు శనివారం ప్రారంభించారు. నీటి సమస్య ఉన్న ప్రతి వీధిలోకి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని, మంచినీటి సమస్య పరిష్కారమయ్యేంత వరకు ట్యాంకర్‌తో నీటిని ప్రజలకు అందిస్తామని ఎంపీటీసీ షేక్ ఆదాం సాహెబ్ చెప్పారు. ఉప సర్పంచ్ సయ్యద్ పెద హుస్సేన్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ చాప శేషయ్య, వార్డు మెంబర్ ఆవులమంద ఏడుకొండలు, నాయకులు పాలే సుధీర్, షేక్ జానీ, షేక్ సైదులు, పాశం హుస్సేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండోవార్డులో బోరు ఏర్పాటు...

దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో శనివారం బోరు వేశారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో ఈ వార్డులో మంచినీటి సమస్య అధికంగా ఉండటంతో బోరు వేసేందుకు నాయకులు చర్యలు తీసుకున్నారు. బోరువేసే యంత్రం వద్ద ప్రత్యేకంగా దువా చదివి బోరు వేశారు. 250 అడుగుల లోతులో నీళ్లు వచ్చాయి. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పార్టీ పట్టణ కన్వీనర్ షేక్ సుభాని, వార్డు ఇన్‌చార్జీ బుగ్గల జానీ, నాయకులు పూలకొట్టు జాన్, సయ్యద్ మౌలాలీ, షేక్ సైసావలి, షేక్ సైదా, రఫీ, మిర్యాల జొన్నయ్య, దరయా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.